క్లుప్తంగా

వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న
పీఓ రాహుల్, వైద్యులు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి నేతృత్వంలో ఎన్ఆర్ఐ వాసవీ అసోసియేషన్ యూఎస్ఏ సహకారంతో సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నవంబర్ 6న కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నారు. శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఐటీడీఏ పీఓ బి.రాహుల్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యులు ఎస్ఎల్ కాంతారావు, సుబ్బరాజు, సూర్యనారాయణ, రాజారెడ్డి, కామేశ్వరరావు, చైతన్య పాల్గొన్నారు.

స్కావెంజర్లను కేటాయించాలి

దుమ్ముగూడెం: గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో స్కావెంజర్‌లను వెంటనే కేటాయించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.రాజు డిమాండ్ చేశారు. సోమవారం జీపీఎస్ ఆర్లగూడెం పాఠశాల ఆవరణలో టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా కోర్స వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీగా బాధావత్ రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాజు మాట్లాడారు. ఓ పత్రిక సంపాదకుడు మునిగాడప రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాదరావు, నాగభూషణం, నరేందర్, సత్య, సాయమ్మ లింగమూర్తి పాల్గొన్నారు.

ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలి

భద్రాచలంటౌన్: తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏల పరిధిలో ఏజెన్సీ డీఎస్సీని ప్రభుత్వం వెంటనే నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఇరప ప్రకాష్ దొర కోరారు. ఈ మేరకు డిసెంబర్ 9న నిర్వహించనున్న చలో హైదరాబాద్-ఇందిరా పార్క్ ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సోమవారం భద్రాచలం ఐటీడీఏ ఎదుట ఆవిష్కరించారు. ఆదివాసుల సర్పంచ్‌ల సంఘం కన్వీనర్ పడిగ ప్రశాంత్ దొర, భద్రాచలం ఆదివాసి సమితి అధ్యక్షుడు పూనెం కృష్ణ దొర, ముఖ్య సలహాదారులు పూనెం వీరభద్రం దొర, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన

పినపాక: ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సంస్థ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ మేనేజర్ వట్టి సాగర్ నేతృత్వంలో హెచ్ఐవీపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని గోవిందాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలకు హెచ్ఐవీ ఎలా సోకుతుంది, సోకిన వ్యక్తులు పాటించాల్సిన జాగ్రత్తలు ఎంటి తదితర విషయాలను వివరించారు. హెల్త్ వర్కర్ జి.కల్పన, ప్రభావతి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

చర్ల: మండలంలోని కందిపాడు ఆదివాసీ గ్రామంలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే వైద్యుడు డాక్టర్ సందీప్ వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. శిబిరంలో మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, హెచ్ఎస్ రాంప్రసాద్, మలేరియా టెక్నికల్ ఆఫీసర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ధర్మ, స్వరూప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నగదు చెల్లించాలి

కరకగూడెం: కౌలు రైతు, రైతు కూలీలకు వెంటనే ప్రభుత్వం నగదు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య అన్నారు. సోమవారం అనంతారం గ్రామ కమిటీ అధ్యక్షుడు అత్తె ముకుందారావు అధ్యక్షతన ఆ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో కౌలు రైతుకు 15,000 రైతు కూలీలకు 12,000 నగదు చెల్లిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మాజీ ఉప సర్పంచ్ అత్తె సత్యనారాయణ, నాయకులు పాయం కృష్ణ, అంజయ్య, రంజిత్, సీతయ్య, సురేష్, ప్రసాద్, రాజేశ్వరావు, వెంకన్న, సూర్యం పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

ములకలపల్లి: వలస ఆదివాసీ గుంపు కొమరం భీం నగర్‌కు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి ఎండి.యూసఫ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలకేంద్రానికి అతి సమీపంలోని కొమరంభీం నగర్‌కు పక్కా రహదారి సౌకర్యంలేదని అన్నారు. తాగునీటి సౌకర్యం లేకపోవడంతో సమీప వాగుల నుంచి నీటిని తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. గ్రామం ఏర్పడి ఇరవై ఏళ్లు గడుస్తున్నా, నేటికీ ఇంటి నంబర్లు కేటాయించలేదని అన్నారు. నరాటి రమేశ్, బైరు సాయి, ముఖేశ్, భీమా, కారం రాము తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

- పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో అధికారులు
- ర్యాలీలు, రక్తదాన శిబిరాల ఏర్పాటు



భద్రాచలంఅర్బన్: రక్తదానం చేస్తున్న పోలీసు సిబ్బంది



భద్రాచలంటౌన్: ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

భద్రాచలంఅర్బన్: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని భద్రాచలం టౌన్ సీఐ సంజీవరావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం భద్రాచలం పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టౌన్ సీఐ సంజీవరావు పాల్గొని, ప్రారంభించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రక్తం ఏ ఫ్యాక్టరీలోనూ తయారు కాదని, రక్తదానం చేయడమే మార్గమని అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన పలుపు నిచ్చారు. ఈ సందర్భంగా 50 మంది యువకులు, పోలీసులు పాల్గొని రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ఎస్ఐలు మధుప్రసాద్, విజయలక్ష్మి, టౌన్ పోలీస్ కానిస్టేబుళ్లు, రక్తదాతలు, పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2తో పాటు పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ.. రక్తదానం చేయడంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ సంజీవరావు, ఎస్ఐలు విజయలక్ష్మి, మధుప్రసాద్ అధ్యాపకులు సుధాకర్ రావు, కిరణ్‌కుమార్, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకా 'మీన'మేషాలేనా..?

కరకగూడెం: గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలు విడుదల కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో నేటి వరకు అమలు చేయలేదు. రెండు నెలల క్రితమే భారీ వర్షాలతో చెరువులు నిండియి. దీంతో మత్స్యకారుల కుటుంబాలు చెపపిల్లలు విడుదల చేస్తారని ఎదురుచూశారు. కాని మత్యశాఖ నుంచి ఎటువంటి స్పందనా లేదు. అయితే చెరువుల్లో ఆలస్యంగా వదిలితే వాటి ఎదుగుదల సక్రమంగా ఉండదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు తక్షణమే స్పందించి త్వరగా చేప పిల్లను పంపిణీ చేయాలనీ డిమాండ్ చేస్తున్నారు.



నిండుకుండలా ఉన్న నీలాద్రిపేట నీటి కుంట

సామాజిక, ఆర్థిక సర్వేపై సమావేశం

చంద్రుగొండ: నవంబర్ 4వ తేదీ నుంచి చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వేపై సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ బయ్యారపు అశోక్ మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక సర్వే పగడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. మండలంలోని 14 పంచాయతీల్లో 9వేల గృహాలున్నాయని, ఇంటింటికి వెళ్లి సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. రోజుకు 10 ఇళ్ల చొప్పున 15 రోజుల్లో 150 ఇళ్ల సర్వే పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. 75 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళి ఉంటుందన్నారు. సర్వేకుగాను 60 మంది ఎన్యూమరేటర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీఓ ఖాన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుజాత, రాణి, ఏఎస్ఓ భాగ్యలక్ష్మి, ఐకేపీ ఏపీఎం సంతోష్ పాల్గొన్నారు.

మునగ సాగు లాభదాయకం



బూర్గంపాడు: మునగ సాగుపై అవగాహన పత్రాలను చూపుతున్న అధికారులు

బూర్గంపాడు: మునగ తోటల సాగుతో రైతులు లాభాలు పొందవచ్చని ఏడీఏ తాతారావు, ఎంపీడీఓ జమలారెడ్డిలు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర, పినపాక పట్టీనగర్, అంజనాపురం, నకిరిపేట, టేకులచెరువు, ఇరవెండి, మోతె పట్టీనగర్ గ్రామాల్లో మునగ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునగ సాగుకు ప్రభుత్వం ఎన్ఆర్ ఈజీఎస్ నుంచి ఎకరా కూలీ ఖర్చులకు రూ.26,866లు, సామగ్రి కోసం రూ.34,500లు మొత్తం రూ 1,11,366లు అందిస్తుందన్నారు. మునగ సాగులో కాయల అమ్మకంతో పాటుగా మునగ గింజలు, మునగ ఆకుల అమ్మకంతో అదనపు ఆదాయం పొందవచ్చాన్నారు. బూర్గంపాడు మండలంలో ఈ ఏడాది కనీసం 400 ఎకరాలలో మునగ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ శంకర్, ఏఈఓలు ప్రసాద్, శృతి, వైష్ణవి, ఏపీఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని నారాయణపురం రైతు వేదికలో సోమవారం రైతులకు మునగ, వెదురు పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సన్న, చిన్నకారు రైతులు తప్పనిసరిగా మునగ, వెదురు పంటలను సాగు చేయాలని కోరారు. ఈ పంటల సాగుకు సబ్సిడీ తోపాటు ఎకరానికి రూ.75 వేల నుంచి రూ.1లక్ష వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ శివరాం ప్రసాద్, ఏపీఓ రామచంద్రరావు, ఏఈఓలు షాకిరా భాను, రవీంద్ర, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, రైతులు పాల్గొన్నారు.

భద్రాచలం వాసికి పురస్కారం

భద్రాచలంటౌన్: పట్టణానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు గోళ్ల భూపతిరావుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారం లభించింది. హైదరాబాద్ చిక్కడపల్లిలోని కళా సంగీత నాట్య వేదికలో ఏర్పాటు చేసిన త్యాగరాయ గాన సభలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. సేవ్ భద్రాద్రి, గ్రీన్ భద్రాద్రి పేరిట చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి భూపతిరావుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ 2024 జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో దైద వెంకన్న, సుజాత, శాంత బాయ్, రేవతి, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణ నిర్వహణకు వేలంపాట

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం గ్రామంలోని ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలంలో కొబ్బరికాయల దుకాణం నిర్వహణకు ఈ నెల 30వ తేదీన వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 30వ తేదీ సాయంత్రం 4.30 ఆలయంలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

శివాలయంలో అన్నదానం

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలోని భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో సోమవారం పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో అర్చనలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఆలయ మేనేజర్ పీవీ రమణ పాల్గొన్నారు.

భూమి కేటాయించాలని నిరసన



ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు, భూ నిర్వాసితులు

భద్రాచలంఅర్బన్: కోయగూడెం ఓసీ–2 భూ నిర్వాసితులకు భూమికి బదులు భూమి, ఉద్యోగాలు ఇవ్వాలని భద్రాచలం మాజీ ఎంపీ మిడియం బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వాసితులతో కలిసి ఐటీడీఏ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించి ఐటీడీఏ పీఓ రాహుల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ చేపట్టిన కోయగూడెం ఓపెన్ కాస్ట్ కింద గిరిజనులకు ఎటువంటి నష్టపరిహారం, పునరావాసం చెల్లించకుండా పంటలను ధ్వంసం చేశారని, భూములు లాక్కున్నారని తెలిపారు. గత సెప్టెంబర్‌లో నిర్వాసితులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందని, కాని ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపినట్లు బాబూరావు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ కమిషనర్‌కు సన్మానం



మున్సిపల్ కమిషనర్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపల్ కమిషనర్‌గా పని చేసి బదిలీపై జహీరాబాద్ వెళ్తున్న ఎం.ఉమామహేశ్వరరావును అధికారులు, కార్యాలయ సిబ్బంది సోమవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు విధి నిర్వహణలో మున్సిపల్ కమిషనర్ అందించిన సహాయ సహకారాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

చర్ల: మూల ఆదివాసీలకు ఎస్టీ కుల ధ్రువ పత్రాలివ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో సోమవారం చర్లలో ధర్నా నిర్వహించారు. చర్లలోని బస్టాండ్ సెంటర్‌లో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రేగా అంద్రెయ్య నేతృత్వంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మూల ఆదివాసీలు (గొత్తికోయలు) బైఠాయించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ.. సర్టిఫికెట్ల జారీని నిలిపివేయడంతో మూల ఆదివాసీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి వెంటనే పత్రాలు జారీ చేయాలని, లేదంటే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడియం రామయ్య, ఎలకం రామయ్య, కురసం గణపతి, వెంకటేష్, బండారి యాకూబ్, మడకం బాబూరావు, బాయమ్మ, జోగయ్య, లక్ష్మయ్య, భద్రయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ

మణుగూరురూరల్: త్వరలో జరగబోయే వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కృష్ణ కోరారు. సోమవారం మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావుపూలే బాలుర గురుకులంలో ఉపాధ్యాయులకు యూటీఎఫ్ నాయకులు ఎమ్మెల్సీ నమోదు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై గళమెత్తే ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ మీరాహుస్సేన్, పినపాక ప్రధాన కార్యదర్శి బాలసాని రాంబాబు, బి.భాస్కర్, తోట విజయలక్ష్మి, బి.ఐలయ్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు వెంకన్న, భీముడు తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు సరికాదు

దమ్మపేట: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరు సరికాదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రం దమ్మపేటలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలు పూర్తవుతున్నప్పటికీ హామీలు ఇంకను అమలు చేయలేదని అన్నారు. రేవంత్ రెడ్డి అరాచక పాలనను ఇంకనూ కొనసాగిస్తే, ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్, యార్లగడ్డ శ్రీను, యేసుబాబు,పసుమర్తి విశ్వేశ్వరరావు, నాగయ్య, రూపా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర కల్పించాలి



ములకలపల్లి: తహసీల్ వద్ద ధర్నా చేస్తున్న ఏఐపీకేఎస్, మాస్‌లైన్ నాయకులు

ములకలపల్లి: రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కార్యాలయంలో సంఘ మండల కమిటీ ఆధ్వర్యంలో కారం వెంకటేశ్ అధ్యక్షతన సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కిషోర్ మాట్లాడుతూ.. మద్దతు ధర సాధనే లక్ష్యంగా నవంబర్ 4వ తేదీన జరుప తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్ వరకూ ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావుకు వినతిపత్రం అందజేశారు. సంఘ పాల్వంచ డివిజన్ కార్యదర్శి నకిరకంటి నాగేశ్వరరావు, మాస్‌లైన్ ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ నూపా సరోజిని, యర్రగొర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: ఎన్నికల సమయంలో వరి పంట క్వింటాకు రూ.500 బోనస్‌ను ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీని వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డిమాండ్ చేసింది. సోమవారం రైతుల సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పండూరి వీరబాబు మాట్లాడుతూ.. లావు, సన్నం అను రకాలతో సంబంధం లేకుండా వరికి బోనస్‌ను ఇవ్వాలని అన్నారు. రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేసి, రైతులకు కొత్త రుణాలను అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగరాజు, అనిల్‌కుమార్, నాగమణి, ముక్తేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: ఖరీఫ్ పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధరలు నిర్ణయించి, ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని ఏఐపీకేఎస్ మండల కార్యదర్శి కంగాల కన్నయ్య కోరారు. సోమవారం ఆ సంఘం పిలుపు మేరకు అశ్వారావుపేట రింగ్‌రోడ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించి, ధర్నా నిర్వహించారు. అనంతరం డీటీకి వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు గోగినపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్‌రావు, ధర్ముల శ్రీరాములు, కంగాల భూలక్ష్మి, కుంజా అర్జున్, కవిత, సింగమ్మ పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, అభిమానులు బాణాసంచాతో సంబురాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఆలయాల్లో పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. యువత రక్తదానం చేశారు.

భద్రాచలంటౌన్: పట్టణంలోని కారుణ్య అనాథ పిల్లల ఆశ్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ఆధ్వర్యంలో పొంగులేని జన్మదిన వేడుకలు నిర్వహించారు.

అశ్వాపురం: మండల పరిధిలోని అమ్మగారిపల్లిలో నేలపట్ల కోటిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా.. గ్రామ అధ్యక్షుడు కన్నెబోయిన నాగరాజు, నేలపట్ల వెంకటరామిరెడ్డి, పినపాక చిన భద్రయ్య, సింగిరెడ్డి పుల్లారెడ్డి, మారాసు నాగేశ్వరరావు, జామ నాగయ్య, కన్నెబోయిన సూర్యం తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలకేంద్రంలో మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, గాడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేపట్టారు.

దమ్మపేట: దమ్మపేట గ్రామంలో వైఎస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుడు చిన్నశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయగా.. కాంగ్రెస్ నాయకులు పర్వతనేని ప్రసాద్, సాయిల నర్సీ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేసి, దుప్పట్లను పంపిణీ చేశారు.

పినపాక: మండల పరిధిలోని బయ్యారం క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి వేడుకలు నిర్వహించారు.

బూర్గంపాడు: మాజీ జెడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్‌గాంధీ ఆధ్వర్యంలో బూర్గంపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో వేడుకలు కార్యక్రమాలు చేపట్టారు.

గుండాల: కాంగ్రెస్ పార్టీ, పీఎస్ఆర్ పీవీఐఆర్ యువసేన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా.. పార్టీ మండల అధ్యక్షుడు కొడెం ముత్యమాచారి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మంత్రి పుట్టిన రోజు వేడుకల్లో నాయకులు భోజ్యానాయక్, కృష్ణారెడ్డి, ఉప్పతల ఏడుకొండలు, రుక్మిణి, వనమా గాంధీ, పర్సా వెంకట్, పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం, మండలంలోని వినాయకపురం, నారాయణపురం, ఆసుపాకతోపాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించగా.. సొసైటీ చైర్మన్ సీహెచ్ సత్యనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు రాజీవ్, కృష్ణమూర్తి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పిలక వెంకటరమణ రెడ్డి, కెల్లా శేఖర్, గడ్డం బాలాజీ, లంక రాంప్రసాద్, జువాల వేమన్న రెడ్డి, కొమ్ము రంజిత్, శ్రీనివాస్ చారి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: ప్రజాభవన్‌లో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షుడు శివ సైదులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గంటా రమేశ్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయగా.. నాయకులు పుచ్చకాయల శంకర్, కేవీరావు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం..

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్వార్టర్స్‌లో కలిసి పుష్పగుచ్ఛ, పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి లడ్డూ ప్రసాదాన్ని అందజేసి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య చారి, కాంగ్రెస్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, భూరెడ్డి వెంకటరెడ్డి, నిమ్మగడ్డ సత్యం తదితరులు ఎమ్మెల్యేతో పాటు ఉన్నారు.



అశ్వాపురం: వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు



దమ్మపేట: శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి అభిమానులు



భద్రాచలంటౌన్: కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు